



భర్తతో మూణ్ణిద్రలైన తర్వాత ఇందిర అత్తవారింటికి ప్రయాణమైంది.

బండి దిగి ఇంట్లోకి వెళ్ళబోయేముందు ముత్తయిదువులంతా వారిని గడపదగ్గరే నిలవేశారు.

ఆమె అత్తగారు శేషమ్మ 'ఎర్రనీళ్లు' తీయించి వారిని యింట్లోకి రమ్మంది.

సిగ్గుతో తల వంచుకొని కుడిపాదం గడప దాటించబోయింది యిందిర. కాని మాలతి వారి దారిని కట్టేసింది. శేషమ్మకు కోపము వచ్చింది.

"ఏమిటే మాలతీ...చాలించు నీ కోతి చేష్టలు" అందామె.

"పోవే! నీకు తెలీదు." నవ్వుతూ బదులు చెప్పింది మాలతి. ముత్తయిదువుల కిది ముచ్చటగా తోచింది.

"పోనీలెండి! మరదలమ్మ ఏదో ముచ్చట పడుతోంటే మందలిస్తారేమిటి? దంపతులను పేర్లు చెప్పించండి," అందామె విప్పారిన ముఖంతో.

'బలే! గడుసుదానివే నీవు-ఊఁ కానీ! అడిగేదేదో త్వరగా అడిగేసేయమ్మా. అందో పెద్ద ముత్తయిదువ.

'చెప్పనాయినా... నేనూ...నా ఇందిరా వచ్చాము..."అంగోకామె

మాలతి అడ్డం వచ్చింది

'ముందు మా అన్నయ్యేం? పాపం! అమ్మగారొచ్చారనీకదూ! ముందు ఒదినే చెప్పాలి! తెలుసా! ఆఁ "అధికారికంగా పలికింది మాలతి.

ముత్తయిదువలంతా కన్నె ముత్తయిదువలో కలిసిపోయారు. పాపం! ఇందిర ఆ సమయములో ఏమనుకుంటున్నదో ఎవ్వరికీ పట్టలేదు—జగన్నాథం ముసిముసి నవ్వులు మాత్రం మానలేదు.

ఇందిరకీ విధంగా యింట్లోకి పోలేక, వీధిలో ఉండటము బాధగా ఉంది. ఎన్ని చదువులు చదివితే నేం? పాతపద్ధతుల లాగే సాగుతుంటాయనుకుంది. సంప్రదాయాలంటే అంతేనని తల ఒగ్గింది. కాని నడివీధిలో భర్తచేయిపట్టుకొని నిలవటమేమీ బాగున్నట్లు తోచలేదామెకు. చెల్లెలికి చెప్పి యిదంతా చేయించుకుంటున్నాడేమో నని కూడా అనుమానము కల్గిందామెకు భర్తమీద. తన అబలత్వము ఇన్నాళ్లకు బయటపడిన ఒయిందామెకు.

"ఎవ్వరూ నోరు కదపకపోతే వదులుతామనుకున్నారేమో! ఆ పప్పు లేమీ ఉడకవు తెలుసా! ఊఁ!! చెప్పాదినా..." శాసించింది మాలతి

"చెప్పండర్రా...ఎవరు ముందు చెబితే నేం." అన్నది శేషమ్మ...

"ఆఁ... నేనూ ఇం..."అని చెప్పేంతలోనే మాలతి అడ్డు తగిలింది.

"నువ్వూరుకో అన్నాయ్...ఎందుకు చెప్పనో చూద్దాం," బెట్టుగా అంది మాలతి. జగన్నాథం చెప్పినా, చెప్పకున్నా తానే ముందుగా పేరు చెప్పేదామనుకుంది యిందిర. కాని మాలతి మాటల ధోరణి మనసులో పౌరుషం పెంచింది. ఆమె నోరు కదపలేదు. మాలతివైపు కొరకొర చూడసాగింది.

"అబ్బ! ఏం చిత్రమర్రా! ఉత్తరాలే రాసుకోగాలేంది యిప్పుడీ పేర్లు చెప్పటానికి ఏం బిడియపడతారర్రా నాయనా! అంతా బూటకాలు కాలంకొద్దీ" అంది మూతిముడుస్తూ ముసలామె ఒకతె. ఇందిరా జగన్నాధుల కొక్కే నిర్ణయము వచ్చింది. ముసలామె మాటే నిజమనిపించింది. చెప్పేద్దామనుకున్నారు. ఒకరి మొగ మొకరు చూచుకున్నారు.

## డాక్టర్ డిగ్రీ పొందండి !

ఇంటిలో తీరికగా కూర్చొని వుండేప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ పొందిన కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Indian Homoeo-opathic College
(AWM) Jullundur City.

## తరచుగా మూత్రవిసర్జన

తరచుగా మూత్రము వెలువడుట మిక్కిలి ప్రమాదకరమైనచిహ్నము శరీరాన్ని గుల్లచేయునేకాకుండా యీ వ్యాధి, తనబంధంలో చిక్కిన వారిని అరోగ్యకారంబై మృత్యువుకు ఆసన్నులను చేయును. ప్రథమదశలో శారీరక మానసికశ్రమను యిద్భగించకుండుట, నరములో నొప్పి, మాపు మాంద్యము, కొడల్లనమ్మరి, నరముల బలహీనతతో యీ వ్యాధి బాధచూపును. ఈ లక్షణములతోకూడిన వ్యాధికి వెంటనే తగిన చికిత్స చేయించకున్నచో అధికదాహం, ఆకలి గొంతు నోరు యెండుట, దురదలు, కాళ్ళలో మంటలు, శరీరమంతా పొక్కులు, కీళ్ళ నొప్పులు, కంటిపొరలు, తీయ గడ్డలు, రాచపుండ్లు, యిట్టి భయంకర బాధాకరమైన వ్యాధుల నెన్నో సంభవింపవచ్చును.

"వీనస్‌ధారమ్" మాత్రలు వాడి, అనేక వేలమంది తమబాధల నుండినివారణపొంది మృత్యుకరాళమునుండి రక్షింపబడిరి "వీనస్ ధారమ్" శాస్త్రీయ పద్ధతులమీద, ప్రాచీన యూనానివైద్యవిధానప్రకారం అమూల్య ఓషధుల శాకపదార్థముల, ధ్యానావిశకముల పాకముతో తయారైనవి. "అమిత దాహం తగ్గి.. పలుమార్లు మూత్రవిసర్జనచేయు అవసరము 2 లేక 3 రోజులలోనే మీకు చాలాభాగము నివారణగును కొద్ది రోజులలోనే మీకు పగావిక్రమైగా స్వస్థత చేకూరివల్లవిపించును "వీనస్ ధారమ్" కొద్ది వ్యయముతో, సుఖముగా, తేలికగా సేవించవచ్చును. దీనికి ప్రత్యేకపథ్యము లేదు నిరాహారముతో నుండే అవసరంలేదు రోగులు పుష్టికరమైన ఆహారము తినేందుకై రోగులు యిదివరకటికంటే యెక్కువరకాల ఆహారపదార్థముల తినకొనవచ్చును వివరములు గల ఇంగ్లీషు కరపత్రములు అడిగినచో ఉచితముగా పంపబడును

ధర: 50 మాత్రల సీసా రు. 6-75
ప్యాకింగు పోస్టేజి ఉచితము.
లభించు స్థలము:

VenusResearch Laboratory (A. P. W)
P. O Box No. 587, Calcutta.

# ★ పందిరి మంచం

వీరిద్దరినీ చూడసాగింది పరీక్షగా మాలతి- అన్న తనమాట నిలబెట్టాలన్న ఆశతో.

ముత్తయిదుల ముద్దుట దంపతుల మౌనం వల్ల విచ్చిపోసాగింది. గమనించాడు జగన్నాథం. గప్పున, "ఇందిరా నేను వచ్చాను.." కొంచెము సిగ్గుసిగ్గుగా చెప్పాడు.

మాలతి వైపు ధీమాగా చూడసాగింది ఇందిర. ఇంతలో శేషమ్మ "ఆ! ఇందిరా ఇంక నీవూ కాని" అన్నది.

క్షణం మౌనం అనంతరము ఇందిరకూడ భర్తపేరు చెప్పింది.

"నీలో నీవే చెప్పుకుంటే?...బాగా వినపడాలి..." మాలతి హుంకరించింది.

"ఆ పోదూ! నీదో గోల. నాకంతా వినపడిందిలే. అద్దుతోలుకు" గట్టిగా అన్నది శేషమ్మ.

మాలతి చేయి లాగి జగన్నాథం వెళ్ళసాగాడు పాపం, మాలతి ఒక్కర్తే పోయింది అందరిలోనూ...

* * *

"ప్రయాణపు బడలికతో ఫలహారాలూ ఆలస్యమే. భోజనమూ ఆలస్యమే...త్వరగా తలుపులు సర్దమ్మా ఇందిరా... వెళ్ళి కొంత నడుం వాలుద్దాము..." అంది శేషమ్మ... ఇందిర ఇంటి తలుపులవీ సర్ది గ్లాసుల్లో పాలు పోసుకు హాలులోకి వచ్చేలోగా అత్తా కొడుకుల మాటలు వినవచ్చినై. పాపం! అత్తగారు జగన్నాధానికి చేసే బోధ యేమిటో, ఇందిర కంతు చిక్కలేదు హాలులోకి ప్రవేశించలేకపోయి అట్లాగే తలుపుదగ్గర నించుంది.

"అలాగంటే ఎలారా! నీవక్కడే పడుకోవాలి..."

"ఊహూ! నేనక్కడ పడుకోను ... నువ్వేమైనా చెప్పు".

"ఈ కాలపుసంచే యింటి ఇద్దరూ ఒకే పక్కలో పడుకోవాలంటే బెట్టుచేస్తావేమిరా, ఆడపిల్లలాగా..."

"నేను పడుకోను...పడుకోను. అంతే."

"ఏం!"

"ఆ మంచం ఊరికే కదిలిపోతుంది..."

ఇందిరకు నవ్వు రాసాగింది. అత్తా కొడుకుల సంభాషణ ఆమెకు కుతూహలం కలిగించింది.

"అది మన వంశములో అనాది నుండి వచ్చే మంచంరా! కలసొచ్చిన మంచమురా! మీ నాన్నా, మీ నాన్నగారి నాన్నా, అందరికీ తల్పమైందిరా యిది రిపేరీకూడా చేయించాను.

"మంచిపనే చేశావులే! ఏమైనాసరే నే పడుకోను."

"చూడూ! బాబువికదూ! టేబులుపైన 'ఫాను' పెట్టించాను అక్కడే..."

"అబ్బబ్బ"

"పోనీలే! కొంత ఆగదైనా వాగుపు గానిరా! చూశాక నీయిష్టంవచ్చినట్లే చేద్దాం"

జగన్నాథం అమ్మమాట కాదనలేక గదిలోకి జంకుతూ వెళ్ళాడు ... ఇందిర నెమ్మదిగా తలుపువేసి తాళాలు ఇవ్వబోయింది శేషమ్మకు. శేషమ్మ వాటిని తీసుకొని ఏదో సైగచేసి వెళ్ళింది. జగన్నాథం ఆ గదిలో యున్న పాతబీరువా వైపు తదేకంగా చూస్తుండగా గది తలుపు మూసేశారెవరో!

తల్లి మోసం చేసినందుకు చిన్న నవ్వుతో సర్దుకున్నాడు. నోరు తడుపుకున్నాడు "చూడు ఇందిరా! ఇక్కడ నేను పడుకోను" అన్నాడు.

"ఎందుకూ!" అడిగింది ఇందిర.

"ముందిక్కడనుండి వెళ్దాం. ఆ తర్వాత చెబుతాను..." బరువుగా చెప్పాడు జగన్నాథం...

"తలుపూ?" అతని ముఖంవైపు చూస్తూ అంది ఇందిర.

"ఈ గదిలోంచి బయటకుండే ఆ తలుపు తీసి... డాబామీదికిపోదాం..." అన్నాడు.

చప్పుడు కాకుండా అనుసరించింది జగన్నాథాన్ని యిందిర. కాని ఆమె మనసు మాత్రం చురుకుగా ఏదో ఆలోచింపసాగింది. జగన్నాథం పద్ధతి ఆమెకేమీ బోధపడలేదు. అత్తయ్యమాటనిలా తృణీకరిస్తే తెల్లారితే ఆమె యేమనుకుంటుందో నన్న ఆలోచన ఆమెకు కల్గక పోలేదు. జగన్నాథం మాత్రం నిర్భయంగా వెళ్ళిపోవడం చూస్తే ఆమెకు కంగారు నణచుకోవటం సులభం కాలేకపోయింది. పగలు కనిన ఆశల ఉత్సాహమంతా పోయిందామెకు. చదువుకున్న అన్నలూ, తమ్ముళ్లూ ఆమెకూ ఉన్నా, జగన్నాథంలా ఎవ్వరూ ప్రవర్తించలేదు!

డాబాపైన దుమ్మూ ధూళి వాసనలొక వైపు...నడి ఆకాశంనుండి కురిసే వెన్నెల జాలు, ఇంకో వైపు...

తెచ్చిన చిన్న బెడ్ పరిచింది. జగన్నాథం బరువుగా శరీరాన్ని వాల్చాడు. ఏం చేయలేక చందమామకేసి చూస్తూ నిలబడింది ఇందిర. ప్రక్కన ఇందిర ఉన్న విషయమే మరచిపోయి గాఢమైన ఆలోచనలో పడిపోయాడు జగన్నాథం. కదిలే మబ్బులలోకి చూస్తూ ఉండిపోయాడు.

"ఏమిటండీ...మీరు...ఇక్కడేంబాగుందనీ వెన్నెల కోసమేనా" అడిగింది.

# ★ పందిరిమంచం ★

రాలో, ఎన్నిపత్తాలో తెచ్చేవాడు. వాడు గాలిపటానికి దారంకడితే దానికి గాలిలో ప్రాణం వచ్చేది. ఎందరో ఆడుకోటానికి వచ్చేవారు. బొంగరాల పందెం వేసే వాళ్లము. కాని అందరికీ అన్నయ్యే పెద్ద. అందరి ఆటలు చూసేవాడే కాని తా నేపొద్దూ ఆడేవాడు కాదు. ఎవరి బొంగరమైనా నేలమీద తిరగలేక ఎగిరెగిరి చిందులు చిందితే దాని ములుకును రాయితో కొట్టి, నేలపై రాచి 'కల్లీగా' చేసేవాడు - ఏమి టేమిటో చెప్తున్నాను మావూరిభాషలో. నీకర్థం అవుతున్నదా లేదో! చెప్తూంటే ఏదో బరువు దింపుకున్నట్లవుతుంది." ఆమె జవాబుకోసం ఆగకుండా సాగించాడు కథను. "ఆరోజులన్నీ మళ్లీ కనులముందు కన్పడుతున్నాయి. ఈలాంటి వెన్నెల రాత్రులలో 'దొంగాట' ఆడితే ఎంత బాగుండేదో! నిద్దరపోవటానికి రమ్మని పిలిచేవారు అమ్మమ్మావాళ్ళు. పిల్లలు భూదేవి ఒడిలో, ఆకాశపునీడలో ఆడుకోటం పెద్దలకెందుకో ఇష్టమయ్యేది కాదు. వాళ్ళను మింగాలన్నంత కోపం వచ్చేది నాకు. కాని అన్నయ్య నా నోరు మూసేవాడు.

మేము మోటారాట ఆడితే వాడెప్పుడూ పోలీసే.

"అదేమాటండి" ఇందిర అమాయకంగా ప్రశ్నించింది.

'అదో పిచ్చాట. ఎంత బావుండేదని. జొన్నదంట్లు పొడుగాటివి ఏరుకొచ్చే వాళ్ళం. వాటి చివరలు బెత్తెడుకు పైగా కాలిచి వంచేవాళ్ళం. దానిని నేలమీద ఆన్చిపెట్టి, ఇంకో చివరపట్టుకొని పరుగెత్తాం. ఒక్కో దంటు ఒక్కో బస్సు, ఒక్కో బస్సుకొక్క 'డ్రైవరు'; ఫస్టు బస్సు, సెకండుబస్సు, థర్డుబస్సు, ఇట్లాగే పేర్లు పెట్టేవాళ్ళము-ఏ బస్సు జోరుగా...రయ్యి మని...స్పీడుగా పోతుందో...ఎవరి బస్సు ఎంత ముందోస్తుందో...ఎవరెవరు ఎవరెవరిని ఓడగొట్టారో...అని అనుకుంటూ ఆడే వాళ్ళము.

ఆటకు మేమే కాదు ఆనందించేది. పాపం ఏం చేస్తున్నారో-సుబ్బాయి, నాగభూషణం, లత, సరోజా, వకుళా వచ్చి చూచి చప్పట్లు కొట్టేవారు. వాళ్ళొస్తే మా అందరికీ పొగరుగా ఉండేది. నాతోటి సరోజ, ఎదిరింటి వెంకటేశంతట లత, సాయిబుగారి మదార్ బేటు వకుళా...నుండేది. పాపం-వకుళే నా జట్టుకు రావాలనేది ... కాని సరోజ నాతో తప్ప ఇంకే జట్టులో ఉండేది కాదు. "మావాళ్ళ బస్సు ముందోస్తుంది. చూడబ్బా" అని వాళ్ళలో వాళ్ళకే పందే లుండేవి. ఏమిటో, ఆరోజులు-

కాని మా అన్నయ్యతో చిక్కుగా ఉండేది. నాలుగు దార్లు కలిసేచోట నరసింహంగారింటి దగ్గర నిలబడే వాడు. మేము పందెంపరుగుతో వస్తోంటే 'స్టాప్' అని నిలిపేవాడు. నా ముందుండే వాడు బలే ఛాన్సుగా వెళ్ళిపోయేవాడు. ఈవిధంగా ట్రాఫిక్ కంట్రోలు చేసేవాడు. 'ఓవరులోడు చేశావేం?' అనేవాడు. 'ఏదో సార్...లాస్టు బస్. పాపం! ఒక్కటే ఆడామే... దయతలంచండి...కాఫీ తాగుదాం రాండి...' అనేవాళ్ళము. అన్నయ్య 'సరే' అనేవాడు పోలీసు ధీమాతో.

నేను పోలీసయి అన్నయ్యలాగా చేద్దామనుకునేవాణ్ణి. కాని వాడెప్పుడూ ఆటకు వచ్చేవాడే కాదు. మెత్తగా తప్పించుకొనే వాడు. "అమ్మతో చెప్పనులే" అని అన్నా వినేవాడు కాదు. అప్పట్లో అమ్మ అంటే అన్నయ్యకెంత భయం. తల్లిలేని పిల్లాడు భూమికే భారమౌతా డంటారు. అదేమి చిత్రమో అన్నయ్యంటే అమ్మకు నా అంత ఇష్టం ఎందుకు లేదో ఆరోజుల్లో నాకు తెలిసేది కాదు. నన్నే అమ్మ బాగా చూస్తుందనే బాధేమో. నన్ను ఎన్నడూ బజారుకు పంపేది కాదు. చక్కెర కూపను తేవడానికి ఒకరోజు అన్నయ్య వెళ్ళి రాత్రి ఏడుగంటల కొచ్చాడు. నాన్న ఆరోజు ఎంతో కోప్పడ్డాడు.

అన్నయ్య ఎన్నిపనులో చేసేవాడు. వాడి కంచం వాడే కడుగుకొనేవాడు. చదువుకునే సమయానికి అమ్మ ఏవేవో పనులు చెప్పేది. ఊరికే ఆడుకోడానికి వస్తే గాడిదా, చదువు లేదూ సంధ్యా లేదూ...నీవింకా పసిపిల్లా డివా, అనేది. అన్నయ్య ఇంట్లోకి వెళ్ళేవాడు. ఇంట్లో అన్నయ్య ఒక్కరోజు కూడా అలగలేదు. అయినా అన్నయ్య కప్పుడప్పుడూ దెబ్బలు పడేవి.

ఒకరోజు మాయింట్లో ఎవరిదో తద్దినం వచ్చింది. నాన్నగారు కూరలకని బజారు కెళ్లారు. నా [illegible] చద్దన్నాలు పెట్టారు. ఆ రోజు బడికి [illegible] బోలు—ఆఁ ఆదివారము కాబట్టి అడ [illegible] బాగా ప్రొద్దుపోతుందని సుబ్బనీ, లతనీ, వకుళనూ, శంకరాన్నీ, వాడి చెల్లెలినీ పిలుచుకొచ్చాను. వాళ్ళంతా నావెంటనే 'జల్సా'గా వచ్చారు. అన్నయ్యనుకూడా రమ్మన్నాం. కాని వాడు రానన్నాడు.


"వాళ్ళంతా వచ్చారు...నీవూ రావాలి... తెలుసా" అన్నాను. "వద్దు, అమ్మ అరుస్తుంది..." అన్నాడు. "అమ్మ మడిలో ఉందిగా...రా. ఫరవాలేదులే"...అని చేయి పట్టుకున్నాను "మీాకు బొండిరా ... నేను




త్వరితంగా నివారించ బడినది
గొంతు నొప్పి, రొమ్ము పడిశెము దగ్గులు, జలుబులు, గొంతు మరియు గుండె బిళ్లలైన పెప్స్‌తో త్వరితంగా నివారణ యగును. పెప్స్‌ను చప్పరించి, నొప్పిని నివారించి క్రిములను నిర్మూలించే దర్యను జరుపునట్టి... అందరికమనకర అవిరులను ఆస్వాదించండి!


పెప్స్
గొంతు మరియు గుండె బిళ్లలు
మందుల వ్యాపారు లందరి వద్దనూ దొరకును
ఏ. ఇ. ఫుల్‌ఫోర్డ్ (ఇండియా) ప్రైవేట్ లి.
సొల్ ఏజెంట్లు: దాదా అండు కంపెనీ, 66, నైనప్ప నాయక్ వీధి, మద్రాసు1.

FREE
అమూల్యమగు మీ జీవితము సౌఖ్య వంతముగా నుండుటకు గాను, రాజ వైద్యుల సలహాలు వుచితముగా చెప్ప బడును. వయస్సు, రోగసూచనలు చెప్పవలయును.
Contact.
MADAN MANJARI PHARMACY.
JAMNAGAR (SAURASHTRA)
బొంబాయి ఏజెంట్లు Honesty
Tea Depot, opp. Plaza cinema
Dadar, Bombay.


నారసింహ లేహ్యాము
బంగారుతో చేరినది. మేహము, [illegible], విస్ఫోటక [illegible] హరించి బలము రక్తవృద్ధి కల్గించును. [illegible] డబ్బీ రు 3-8-0 పోస్టేజి రు.1-1-0
పి సి ఏ అండ్ కంపెనీ ఆయుర్వేద వస్తూలయం, పెరిదేపి (PO) నెల్లూరుజిల్లా.

# ఆయుర్వేదౌషధములు.

శాస్త్రీయముగాను. నమ్మకముగాను తయారుచేయు సంస్థ.

## వేంకటేశ్వర ఆయుర్వేదనిలయం.

చింతలూరు.


ఆలమూరు పోస్టు ★ తూర్పుగోదావరిజిల్లా.

ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు. ఏజన్సీలు కలవు.

హైదరాబాదు బ్రాంచి: 11౨, సెంట్రల్ బ్యాంక్ బిల్డింగ్స్.
సికింద్రాబాదు బ్రాంచి: 7-2-148 హిస్సామ్‌గంజి పాత పోలీసుస్టేషను ప్రక్కన.



# మీరు తెలుసుకోవటం మంచిది





దాంపత్య సుఖాలు అనుభవించుచు కూడ, అపరేషను ముంగులు లేకుండా పిల్లలు పుట్టకుండా చేసుకోవడానికి, ప్రపంచంలో పెద్ద డాక్టర్లు, కనిపెట్టిన, నవీనమైన 21 మార్గాలు 'సంతానము' అనే తెలుగుపుస్తకంలో వున్నాయి. అవసరం లేనపుడు గర్భం రాకుండా చేసే మార్గాలు, సుఖప్రసవానికి గర్భిణీ స్త్రీలు ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు. పసిపిల్లలను పుష్టిగా, ఆరోగ్యంగా, ఎక్కువ ఖర్చులేకుండా పెంచే మార్గాలు. అవుసరమైనచోట్ల బొమ్మలతో సహా ఎ. ఎస్. మూర్తి. యం. ఏ. వారు 'సంతానం' అనే తెలుగు పుస్తకంలో వ్రాశారు. అనేక సంసార సమస్యలను తీర్చగల అపూర్వ గ్రంథం మీరు చదివి తీరవలసిన పుస్తకం. వెల రు. 3.50 పోస్టుఖర్చులు ఉచితం మూర్తి & వినాయకం, 33, పిటర్సురోడ్డు, మద్రాసు-14 కు ఉత్తరం వ్రాసి మీరు కూడ ఒక పుస్తకం వెంటనే వి. పి. పోసుద్వారా పంపబడును.



**PAKCO పాకో** స్లో-స్పీడ్, కోలు స్టార్టింగ్, క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—



* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాష్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు

మద్రాసు ఆంధ్ర, కర్ణాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు.

Grams: 'LAMP' **K. S. SHIVJI & CO.,** (Estd. 1903)
Phone: 3617 పోస్టు బాక్సు నెం. 5, 178 79 బ్రాడ్వే, మద్రాసు-1


# పందిరి మంచం

నడువుకోవాలి" అన్నాను. "అయితే నువ్వు రావూ! సరేలే! అస్తమానమూ, ఏడుస్తున్నావని అమ్మకు చెప్పుతానుండు..." అని బెదిరించాను "జగ్గూపూగాకో-చెప్పొద్దనన్నాలే" అన్నాడు బాధగా. "ఊఁ అలా దారికి రావాలి తెలుసా" అని గంతు లేశాను. నాతోపాటి పిల్లలంతా వచ్చారు.

"ఏమిరా! నాకేదో భయంగా వుంది. నాన్న తన్నడూ..." అన్నాడు అన్నయ్య.

"ఆ! నీకప్పుడంతే. నువ్వూరుకో, ఎవ్వరూ తన్నరులే!" అన్నాను.

"అయితే పోలీసుగా మాత్రం నే నుంటాను తెలుసా" అన్నాడు. 'అబ్బే! ఇది ఇది ఆటకాదు మనబస్సుకి పోయినరు, కండక్టరూ కావాలి. నువ్వు పోయినరు కావాలి—" అన్నాను. 'వద్దు నువ్వే డ్రయివరుగా వుండు... నేనే కండక్టరుగా ఉంటాను..." అన్నాడు.

కాగితాలు తుంచాం. టికెట్లు బుక్ చేశాం. 'ఆ! ఎవరయా! రండి. పోతోంది బస్సు. కడపా, మైదుకూరు, బద్వేల్... బద్వేల్-ఆ! ఎవరూ. నెల్లూర్-నెల్లూర్.. బుచ్చి..." అని కేకలు వేయసాగాడు మా క్లీనరూ బ్రోకరూ అయిన సుబ్బాయి. వచ్చీరాని తురకంలో మాటలు ప్రారంభించాం...అన్నయ్య కండక్టర్.

"చల్ రే. టైం హోగయి" అన్నాడు-విజిల్ వేస్తూ.

ఇంతకూ బస్సు 'స్టార్టు' కాలేదు. అసలు మా బస్సేదనుకున్నావు క్రింద గదిలో వుండే పందిరి మంచమే. దానిలో పిల్లలని కూర్చోబెట్టాం. ఒక చివర నేనుకూర్చుని పందిర్ల ఫ్రేములోనుండి కాళ్లు క్రిందికి పంపి నేల మీద మోపి మంచాన్ని ఊపుతూంటాం. అదే బస్సు పోవటం.

బస్సు స్టార్టు కాలేదని కండక్టర్ని పిలిచాను. "అరే! కండక్టర్..జరా హాండిల్ మారో.." అన్నాను. అట్లే చేశాడు వాడు. నోటికి సౌండెక్కింది. 'బుర్ర్......" గుక్క త్రిప్పుకోకుండా అంటూ చేతుల అటూయిటూ తిప్పుతూ.. స్టీరింగు వీలున్నట్లుగా, బ్రేకులున్నట్లుగా చేతులూ కాళ్లూ కదిలిస్తూ, డ్రయివు చేయసాగాను. మంచాన్ని బాగా ఊపాను. కిస్ కిస్ మనే శబ్దం చేసిందది. అంత "ఫాం 'పాం' అని హారను పలికేది. దాంతో కండక్టర్ 'ఓల్డాన్' అనేవాడు- మళ్లా గెట్ అనేవాడు.

ఎప్పుడైనా ఓల్డాన్ అంటే నేను కోపంగా—నిజంగా కోపంకాదు ఉత్తుత్తి కోపంలో—"క్యాబా! ఓల్డాన్-ఓల్డాన్...హంకు టైం నై.." అని అరిచేవాడిని..

"అరె ఎట్లా బ్బా! పాసింజరాం హై. క్యాతా — అ! చల్ రైట్" అనే వాడు. "క్యా రైట్. ఇంకా బక్స్యేలు కూడా రాలేదు తెలుసా.." అని "బుర్ ..." అని నోటితో మోటారు పోనిచ్చేవాడిని."

ఆ ఆట బాగా ఆడుకున్నాం. దారిలో హోటళ్లు పెట్టినట్లు మేము తినటానికి ఆగినట్లు ఆగేవాళ్లం. బస్సు చెడిపోయినట్లు గా దిగి మంచంకింద పండుకొని రిపేరు చేసే వాళ్లం— "బస్సు పోయింటే మా గుడ్డు ఇయ్యండి" అనేది కమల" "ఇదిగో. అయిపోయింది అమ్మగారూ" అనేసి ఫుల్లా బస్ పోనిచ్చేవాళ్లం.

"అలా ఆనందలో కాలలో తిరిగాం..."

జగన్నాథం కళ్ళలో నీళ్లునిండినా, హృదయంమాత్రం గతానుభూతుల మాధుర్యం లోనించి తిరిగి రాలేకపోయింది.

"తర్వాత ఏమైంది" అంది యిందిర ఆవేగంతో.

"ఇదో వస్తున్నా... అలా ఆడే మాకు ఆనందంలో ఉత్సాహం పొంగి, బలంగా తోప సాగాం బస్సుని. ఇంతలో మా మోటారీ నిజంగా పెద్దగా అరిచింది 'పట్ మని.' నా "బుర్ ..." శబ్దం చాలించాను — అందరం వెంటవెంట నే దిగాం.

బస్సు వాలిపోయింది. ఒక ప్రక్క కోడు కుసి విరిగిపోయింది. బస్సులోని జనమంతా ఇళ్ళకు వెళ్ళారు. మాలతి అమ్మకు చెప్తుందని అన్నయ్య భయపడ్డాడు... "ఎట్లా!" అన్నాడు నావైపే చూచి 'అవునింకెట్లా!' అన్నాను. నేనే వుపాయం చెప్పాను. "మంచాని కి లేకపోతే కోడు తగిలించి పెట్టి వెళ్లాం. ఎవరైనా వచ్చి చూచుంటారు. అప్పుడు వాళ్ళమీదికొస్తుంది" అన్నాను. అన్నయ్య పలికన లేదు...

"అమ్మకు తెలుస్తుందిగా" అన్నాడు. ఇంతలోనే అమ్మకూడా వచ్చేసింది. అమ్మ వెంబడే మాలతి కూడా వుంది. చాడీలు మాస్టరే అది.

అగుస్తూ అమ్మ రాగానే నాకేదో బాధ అనిపించింది. కాని నేనే విరగ్గొట్టానని మాత్రం చెప్పలేదు. అన్నయ్య నా మీద చెప్తాడనుకున్నాను. కాని అమ్మ "మొద్దూ. తినంగానే సరా! బుద్ధి ఉండక్కర లేదా." అని ఏవేవో అరిచినా వాడేమీ పలకకుండా నేలమీదకే చూస్తూ నిలబడ్డాడు. ఈ గలభాకి నాన్న కూడా వచ్చారు. అమ్మ అన్నయ్యకి బాగా బుద్ధి చెప్పలేదని, నాన్న చెయిజేసుకొని వాణ్ణి బాగా కొట్టాడు. 'పలుకుతాడేమో చూడూ! బుద్ధావతారంలాగా.' అంది అమ్మ. కాని అన్నయ్య ఏడుస్తోంటే నాకు పేగులన్నీ కలిచినట్లుగా ఉండింది. 'చెప్పరా వెధవా. ఎలా విరగ్గొట్టావు. చెప్పు.' గద్దించాడు నాన్న వాణ్ణి బాదుతూ. "నాకు తెలీదు నాన్నా." ఏడుపుతో ఆగి ఆగి అన్నాడు, ఎక్కిళ్ళ వేగానికి తల ఆడిస్తూ. "వెధవా. మళ్ళీ అబద్ధాలే. జాగ్రత్త. డొక్క చీరేస్తాను." నాన్న మళ్ళీ తిరిగి చూడకుండా ఇంకో మడిగట్టుకోవడానికి వెళ్ళారు అమ్మ కుస్సురిమి నాత్తట్టు చూచి వెళ్ళిపోయింది. నేను అక్కడే వున్నాను.

వారంతా పోగానే అన్నయ్య ఆ మంచం కోటికి దగ్గరగా వాలిపోయాడు. ఏడుపు నాపుకోడానికి ఎంతో ప్రయత్నించాడు. కాని నా గుండె ఎండిపోయ్యాయి ఇదంతా చూస్తుంటే. అన్నయ్య చెంపలుమాత్రం నాకళ్లకు బాగా కన్పడుతూంటే నాకు కళ్ళల్లో నీళ్లు తిరిగాయి. అల్లరి నాదైనా పుల్లరి అన్నయ్యదైంది. అమ్మానాన్నలను తన్నాలనుకున్నా నప్పుడు. ఇంట్లో నుంచి అలిగి పోదామనుకున్నాను. వాడిదగ్గరకు పోయాను.

"అన్నయ్యా మాడవ్రూ! ఇదో నేను! నాతో పలకవూ...ఇంతేందూ" అని బతిమిలాడాను. ఇంకా గట్టిగా కోడును కరుచుకున్నాడు. గడ్డాన్ని పట్టి నాపక్కకు త్రిప్పబోయాను. వాడింకా ముడుచుకుపోయాడు. అన్నయ్య ఏడుపు మానించాలని ఎంత ప్రయత్నించానో ఆనాడు. ఇంత చేసినందుకు అన్నయ్య నాతో మాట్లాడడేమోననే నిరాశ నాకు క్షణక్షణానికీ ఎక్కువ కాసాగింది. 'అన్నయ్యా, నా పాపం ఉండవూ... ఇంకెప్పుడూ నువ్వు రావొద్దులే ఆటకు... ఈపూటనుంచి మీ అమ్మమ్మదగ్గరికిపోదాంలే. అక్కడే బాగా ఆడుకోవచ్చు" అని ఏదేదో చెప్పాను. కాని అన్నయ్య నాకు జవాబేమీ చెప్పలేదు.

అమ్మయిచ్చిన పాయసం నాకు తాగబుద్ధి కాలేదు. ఆరోజు అన్నానికి అన్నయ్యరాలేదని యెవ్వరూ అడగలేదు. గారె అప్పచ్చి నాచి పెట్లోది దాచి తీసి అన్నయ్యకి స్తే వాడు తీసుకోలేదు. నాకు ఏమీ తోచలేదు. సరోజను తీసుకొస్తే పలుకుతాడని వెళ్లాను.

రాత్రి అన్నయ్య ముందుగానే అన్నం తిని వెళ్లాడట. చదువుకుంటూంటే నేను వెళ్లి కూర్చున్నాను. నన్ను అన్నయ్య ఏమీ పలకరించలేదు. అన్నయ్యతో మాట్లాడడానికి నాకు నోరు రాలేదు. పాలు త్రాగి పొమ్మని అమ్మ వేసిన కేక అన్నయ్యనుండి దూరంగా వచ్చేట్టుచేసింది నన్ను.

తెల్లవారాక అన్నయ్య బడికి పోలేదు. మళ్లా అన్నయ్య బడికే పోలేదు. మూడు రోజులదాక అన్నయ్యకు అన్నం పెట్టకూడదన్నారు. ఆతర్వాత డాక్టరు వచ్చాడు. ఏదో పాడుజరమట అది. వాడెప్పుడూ కలవరించేవాడు. వాళ్ళ అమ్మమ్మని పిలిపించారు. కాని వాడికి మాట ఆగుండిబ జరం. ఎవరు పిలిచినా పలికేవాడుకాదు. అన్నయ్యనుపిలవాలని నేను వెళ్ళేవాడిని. అమ్మ నన్ను అక్కడికి వెడితే కొడతానంది."




LEUCODERMA

(శ్వేత కుష్టు)

వలన యెంతమాత్రం భయపడనక్కరలేదు. మావద్ద గల ప్రఖ్యాత ఆయుర్వేద ఔషధములు సులభముగా, నమ్మకంగా తెల్ల, ఎఱ్ఱ మచ్చలైనపాడలైన, శరీరంలో యేభాగమునందున్నా పోగొట్టును. వేనకు వేలు మా మందుల విజయమునుగూర్చి ప్రశంసిస్తున్నారు. పైపూత, లోనికి మందు సీసా 1 టికి

రు. 7/- మాత్రమే.

Vaidyaraj Ramsharam Lalgupat
(AP.)PO. Rajdhanwar(H.Bagh)



# ★ పందిరిమంచం ★

జగన్నాథం వెక్కిళ్ళు అతని శోకానికి ముద్దుగట్టసాగింది. అతని గొంతులో ఏదో అగాధమైన బాధ మూలగసాగింది. ఇందిర కేవలము తన్నుతనను మరచిపోయి వింటున్నది. భావనూహించటానికామె మనసు తహతహలాడింది. ఆ సోదరుల చిన్ననాటి రోజులలో ఎంత సౌహార్దముందో ఇంకా అని ఆశగా వినడానికి చూచింది.

"మోటార్ ...చెడి పోయి...ఇరిగి... పోయిందా.... నే....ను....కొ....దు... బుర్ ......" అని కలవరించే అన్నయ్యను వదలి ప్రైవేటుమాస్టరు దగ్గర కెలాపోయేది? అమ్మ తంతే తాళగలనా అని బెదిరే వాడిని. మాస్టారు దగ్గరున్నా మనసంతా అన్నయ్య దగ్గిరే ఉండేది.

అమ్మ అన్నం తినేప్పుడు అన్నయ్యదగ్గర కూర్చోటానికి వెళ్ళేవాడిని.

అన్నయ్యా, చూడూ...నాతో మాటాడవూ...దీనంగా, మెల్లగా, ఇంకెవరికి వినపడనంతగా చెవులో అనే వాడిని. వాడు కదిలేవాడేకాని కళ్లు తెరిచేవాడు కాదు. అవును ఏలా పలుకుతాడు అల్లాంటి అన్నయ్య నాలాంటి కొంటె కోణంగితో" జగన్నాథం బాధనెలా తొలగించాలో తెలియక తికమకపడసాగింది ఇందిర. తన భర్త పసిపిల్లాడికంటే పసివాడైపోయాడా! ఇంత మెత్తనిగుండె ఉన్నదా యితనికని ఆశ్చర్యమో, ఆనందమో, సానుభూతో ఆమెను కదలించింది.

చందమామను కప్పిన మబ్బులు కదిలినవి. అసమించడానికి చంద్రునికింకా ఝాముకంటే ఎక్కువ వ్యవధి లేదు.

జగన్నాధానికి ఇందిరపై చూపే లేదు. ఇందిరచూపు ఆయన ముఖమ్మీదే. ఆయన దృష్టిమాత్రం బయటికి ప్రసరించడంలేదు. లోకంలో వున్నవానిలో ఏవీ ఆ కళ్ళకు పొడగట్టడమే లేదు. ఆ చూపు నయనించే దిశయే వేరైంది. అతడు చెప్పుకుంటూ పోతున్నాడు.

"అన్నయ్యకూ 15 రోజులయినా జరం తగ్గలేదు. అయిసు తెచ్చి నెత్తిమీద పెట్టారు. ఆ రోజుల్లో నాన్న సెలవపెట్టి యింటిలో వుండేవాడు. పాపం వాళ్ళ అమ్మమ్మ అన్నమే తినేదికాదు.

పదిహేడోరోజు తెల్లవారింది. డాక్టరు సూది కూడా వేశాడు. అన్నయ్య మూలగనయినా లేదు. అన్నయ్య కలవరింతలు కొంచెం తగ్గాయి. కొద్దిగా కళ్ళు తెరిచాడు. అమ్మ యిచ్చిన అణా దాచిపెట్టి అన్నయ్యకిచ్చాను.

"నాతో మాట్లాడవూ..." అన్నాను.

నాతకేసి చూచాడు వాడు. చేతిలో ఎంత పెట్టానో తీసి చూచుకోలేదు.

మధ్యాహ్నం మళ్ళా అన్నయ్య కలవరించాడు." మంచం...మో...టార్...ర్..." హీనంగా మూలుగుతుండేవాడు.

ఆ సాయంకాలము అన్నయ్యను కింద పండబెట్టి యేడ్చారు. వాళ్ళ అమ్మమ్మ అన్నయ్యమీద వాలిపోయింది.

జవాను నన్నెక్కడికో ఎత్తుకుపోయాడు. మొండివాళ్ళు...జగన్నాథం గొంతు బొంగురుపోయింది. తడిలేసినోరులో తారట్లాడే మాటలన్నీ వణికిపోయాయి. కళ్లలో అతని ఆవేశమంతా ఆకారం దాల్చి ప్రవహించింది.

ఇందిరకూడ భర్తకు శ్రుతికలిపింది. జగన్నాథం అట్లాగే విలపిస్తూ మిగిలాడు.

"ఏమండీ...వూరుకోండి పాపం -జరిగిపోయిందానికి..." అనునయంగా చెప్పబోయింది ఇందిర.

"నన్నాపకు ఇందూ...నా హృదయాన్ని అడ్డగించకు. ఈ ఏడుపు పొంగిపోర్లని. ఈ హృదయాన్ని యీ లోకానికి తెప్పించకు; ఆ రోజులలోనే ఉండిపోని. అలాగే ఏడుస్తూంటాను. నాలాంటి వానికదేశాస్తి... నేనారోజుల్లో ఎంతధూర్తుణ్ని. అన్నయ్యెంత మంచివాడు. అలాంటి అన్నయ్య ఎక్కడైనా దొరుకుతాడు! నాకోసం ఆటలకు వచ్చే అన్నయ్యా, నాకోసం దెబ్బలుతినే అన్నయ్యా, నన్ను ఏమీ అనని అన్నయ్య...ఏడీ! నేనెందుకూ ఇంకా! పాడుపుటక నాది. అన్నయ్యకోసం ఒక్కరోజయినా దెబ్బలు తిననేలేదు. అన్నయ్యా...అన్నయ్యా...! ఎంత మంచివాడివి నువ్వు. నాకు నువ్వేకావాలి.

> ఒకాయన తన మిత్రుడితో ఇలా అన్నాడు "ఆ పోతున్న లాయరుగారు మా బాగా వాదిస్తారు."
>
> "ఆహా అలాగునా! అయితే మనకేసు కాస్తా ఆయనకే ఇద్దాం."
>
> "ఆయన వాదనా ప్రభావం కోర్టులో సున్నేనోయ్. ఎటొచ్చీ మనం ఇచ్చే ఫీజు దగ్గరే ఆయన వాదన."

లోకంలో ధనమూ, పదవీ, ప్రేమా, గౌరవమూ నాకేమీవద్దు, నీతో ఆడుకుంటా నన్నయ్యా...నీకు దెబ్బలు పడనియ్యనులే. ఈసారి నేనే దెబ్బలుతింటాను...నేనే ఏడుస్తాను..."

తలగడలో తలదూర్చాడు జగన్నాథం. ఇందిర కామెభర్తగా తోచలేదు. ఆయనకు పట్టిన ఎక్కిళ్ళు ఆమెను ఘడియకొక గాయంలాగా తగిలేవి. నిశ్చేష్టయై నీలాల నింగిలోకి చూస్తూఉండిపోయింది.

నూతనదంపతులకా శరద్రాత్రిలో రాత్రి మాత్రము సాగిపోయింది. మరలా యిలాంటి రాత్రి వారి జీవితంలో నే రాలేదు. అమృతప్లావితమైన జీవితంలో నిత్యనూతన యౌవనోత్సాహము జ్యోత్స్నగ్యాళులై, పూలజల్లుల విరిసినట్లుండగా కాలాన్ని కట్టేసే ప్రయత్నము వారిలో మూర్తి దాల్చి వారి ప్రణయం ఏకాకృతిని పొందబోయేస్థితి మాత్రం వారిదైంది తర్వాత.

* * *

ఏళ్లు సాగేకొద్ది ప్రకృతి అందరికీ కనువిప్పుగా పనిచేస్తుంది ..జీవితపు లోతులను అందజేస్తుంది. ఋతువులవలె మానవ జీవితాలుంటాయని నిరూపిస్తుంది. కాలమునే మాత్రవాయుని క్రోధానికి కలిసి మెలిసి బతికజీవులు చెట్టుకొకరుగా పుట్టకొకరుగా చెదిరిపోతూండటము, వాని మోదానికి నీ, నా, భేదములేకుండా అంతా కమ్మగా కలిసిపోవడమూ; అన్నీ చెప్తుంది ప్రకృతి.

మాలతిపెళ్లికి బంధువులంతా కలిశారు. దగ్గరిచుట్టాలు, ఆత్మీయులు మాత్రము వెళ్ళిపోలేదు. జగన్నాథం బలవంతాన ప్రయాణము ఆపుకొంది చంద్ర. ఆమె కిద్దరు కొడుకులూ, ఒకపిల్లా. కొడుకుకు జగన్నాథం నాన్నపేరే పెట్టారు రాఘవరావు అని. ఇంకొకడి పేరు కనకకిశోర్. ఆడపిల్ల కోమలవల్లి. జీవితానుభవంలో శేషమ్మకు తన తప్పిదాలు దిద్దుకోగల ప్రశాంతత అలవడింది. సంసారంలో ఆమె ఏ జోక్యమూ చేసుకోదు. అంతా ఇందిర పెత్తనమే. శేషమ్మ కోర్కె ప్రకారము జగన్నాథం వాళ్ళ పెద్దక్కయ్యకు బెనారసు చీర తెచ్చాడు. చేతులకు క్రొత్తగా గాజులు కూడా చేయించిపెట్టాడు—పిల్లలందరికీ మంచిబట్టలు కుట్టించాడు. ఇల్లంతా పిల్లలతో కళకళ లాడుతున్నది.

పిల్లలకూ అల్లరికీ దగ్గర బాంధవ్యమే. ఆ రోజు ఆదివారము. అందరూ చేసే అల్లరి ఒకఎత్తు. జగన్నాథంకొడుకు సింహాద్రి చేసే అల్లరి ఇంకోఎత్తు. శేషమ్మగారాబం దాని బాపట.

పిల్లలగోలకు తాళలేక జగన్నాథం


(82 వ పేజీ చూడండి)

RATNAMS 'N'-OIL.

అంగనరములు బలహీనత చెంది, చిన్న దైనచో తిరిగి యధాప్రకారం అయి పూర్తి సౌఖ్య మనుభవించుటకు 50 సం॥ ప్రఖ్యాతి గలది. 1 సీసా రూ 10 లు వి. పి. 1-4-0 కావలసినవారు ముందుగా 1-4-0 పంపేది. ఇందులో స్పెషల్ రకం అర్జంటుగుణమునకు రూ. 25-0-0 లు.

డాక్టర్. రత్నం సన్స్, (Estd 1904)
మలక పేటబిల్డింగ్స్, ఆజంపూరామార్కెట్ వద్ద, హైదరాబాద్ (దక్కన్) 2 A.P.

ఫిలిప్స్ రేడియో



తూర్పు గోదావరిజిల్లా డీలర్లు
నేషనల్ సౌండ్
ఇంజనీరింగ్ వర్క్సు,
కాకినాడ. (ఆంధ్రప్రదేశ్)

పెరీరా వారి
షీమార్
కుటుంబానికంతా ఉపయోగపడు
దగ్గు నివారిణి
అన్ని షాపులలోనూ దొరకును
వ్యాపార వివరములకు వ్రాయండి
విల్‌ఫ్రెడ్ పెరీరా ప్రైవేట్ లి.
మదరాసు-7

కాంఫరాల్
బిళ్లలు
ఉదర విరేచనములు, నీళ్లవిరేచనములు, కలరాకు అమోఘముగాపనిచేయును
అన్నిషాపులలోదొరకును


# ★ పందిరి మంచం ★

(52 పేజీ వ తరువాయి)

కొత్త టెన్నిసాడివద్దామని ప్రెస్సు వేసుకుంటుండగా సింహాద్రి గునగున పరుగెడుతూ వెళ్ళాడు. "ఇంకా వాడికి మాటలే సరిగా రావు. అయినా వాడిదికూడా ఒకభాషే; అదే దివ్యులభాషయేమో! వచ్చి జగన్నాథం టెన్నిసు రాకెటు పట్టుకొన్నాడు."

"నాన్నాలూ...నా తో....తా నీ... యిస్కాలూ..." అడిగాడు.

"కానీ—కావాలా నాన్నా.. దేనికో చెప్పు." వాడి గడ్డముపట్టి బుజ్జగించాడతడు ప్రేమగా.

"మతేం! మేం! మోతాలాత...ఆడుకుంతామ్...నాతు...తిక్కెత్తియ్యాలంత.. తానీ యిత్తే...యిత్తాలంట..."

జగన్నాథానికి మాటలు వినీ వినకముందే తన చిన్నతనం జ్ఞాపకానికి తెచ్చినట్లయింది. గతమంతా చెక్కు చెదరకుండా ప్రతీ చిన్న అంశముతో కనుల ముందు చూడసాగాడు. ఒకానొకప్పుడు తామూ మోటారాటలాడారు. ఇప్పుడు బాబు ఆడబోతున్నాడు. ఇదేదో చిత్రముగా తోచిందతనికి ఈలాంటి సంఘటనలుకూడ ఋతువులవలే తిరిగి తిరిగిపోతుంటాయేమో ననిపించింది. తనకూ ఆడుకోవాలనుంది. అయితే తనతో ఎవరు ఆడతారు? ఆ అమాయక దివ్యలోకానికి వెళ్ళగల అర్హత తనకిప్పుడుందా! ఆడటానికి వెళ్ళినా, తనకు మునుపటి అనుభవమే కలుగుతుందా... మునుపటి అనుభూతి కలుగకపోతే...అయినా తనకెవరు తంతాగా బస్సు విరగ్గొడితే!

సింహాద్రి తనకున్న తొందర నాన్నకు లేదేమా! అని ఆశ్చర్యపడ్డాడు. ఆయన కళ్లలోకి చూడసాగాడు. కేబులు ఎక్కడ. జగన్నాథం గడ్డాన్ని గట్టిగా తన మృదువైన వేళ్ళతో త్రిప్పాడు.

'నాన్నాలూ.. ఇత్యాలూ..మా బత్సు.. పోతుందిత...తియిము లేదంత ... ఇయ్యి నాన్నాలూ—"

"ఆ! ఇస్తాగాని...మీ బస్సు ఏ వూరిదిరా? నేనూ వస్తా నీతోపాటే ఆ వూరికి. తీసుకపోతావా" గోముగా అడిగాడు జగన్నాథం.

సింహాద్రి కాదన్నట్లు తల త్రిప్పుతూ... "ఊహూ! మీ...లాదూ...మా బత్సులో అంతా...చిన్నవాళ్లకే ... అది ఉత్తి బత్సులే నాన్నాలూ...మీతు ... తెలీగుతే" నాన్న అజ్ఞానాన్ని క్షమించాల్సిందిగా [illegible] అన్నాడు వాడు.

"[illegible]గేయి. గాదూ.. కానీ కాను... రు వ యి యిస్తా నన్ను ఆడుకోనివ్వండి మరి...ఏం! సరేనా!" జగన్నాథం కూడా అనుజ్ఞకై కాచుకున్నాడు.

"ఓ! ఇదో. బాబను...తీసుకుంతా నుండు..."

"బావేసుంటాడులేరా! పద. పోదాం."

రూపాయి చిల్లరకు పిల్లలంతా తమ ఆమోదాన్నిచ్చారు. వారి బస్సు గదిలోని పందిరి మంచమే. జగన్నాథం మేనల్లుడు కిశోర్ కండక్టరు, సింహాద్రి డ్రైవరయ్యారు.

"నువ్వే వూరికి..." అడిగాడు కిశోర్, పాతటోపీ తీస్తూ.

"అసలిది ఏ వూరుపోతుందో చెప్పండి" కొంచెముగా ముసి ముసి నవ్వుతో అడిగాడు జగన్నాథం.

"ఇది మావూరెళుంది" అన్నాడు వాడు.

"మీ వూరంటే ఏదీ?" ప్రశ్నార్థకంగా చూచాడు.

"ఆఁ! ఒంగోలు, మామయ్యా" కోమలవల్లి అంది.

"సరే, నేనూ అక్కడికేరా. పోనిండి" తృప్తిగా పలికాడు.

"తే. కానీ ఇయ్య మరి." వాడు టికెట్ తుంచాడు. చేతిలో పెట్టాడు.

"అయితే ఈలా కూచుంటేనే నిజంగా మీ బస్ పోతోందిరా" అందరికీ వినపడేటట్టుగా నవ్వాడు జగన్నాథం.

"ఇదో...అత్తా.. నవ్వతే...మా అత్తలోంచి పో...నువు మాతో దూ." డ్రయివరు సింహాద్రి కోపంగా అరిచాడు.

"లేదులే అబ్బాతండ్రీ..." అని చప్పున నోరు మూసుకున్నాడు జగన్నాథం.

ఆఁ! ఇంకెవరికి టికెట్" అంటూ అటూ యిటూ మంచం చివర చిన్న అడుగులో పచారుచేసి అడిగాడు వాడు.

ప్రక్కయింటిలోనించి వచ్చిన పిల్లలు కూడ బస్సెక్కారు. సింహాద్రి ఒక అమ్మాయిని 'పాం! పాం' అనమన్నాడు. ఆపిల్ల వూరికే అంటూంటే వాడు కోపపడ్డాడు. "బత్సు...పోయే తప్పుడే...అనాలి. తెలుసా..."ఆపిల్ల మూతిముడిచింది. ఇంతలో వాడు"బుర్ ..."అని నోటి మిషను స్టార్టు చేశాడు. పిల్లలంతా హాయిగా వూర్లకు పోతున్నారు. జగన్నాథంకూడా ఏదో లోకాలు చుట్టగలగాడా గోలలో.

దారిలో బస్సు చెడిపోయిందని సింహాద్రి అరిచాడు. కండక్టర్ కిశోర్ మంచం క్రింద దూరి రిపేరీ చేస్తున్నాడు. "బస్సులోని మగాళ్ళంతా దిగి తోయండి" ఆజ్ఞ జారీ చేశాడు వాడు. [illegible] జగన్నాథం కూడా 'పట్టు బిగబట్టి' బాగా తోశాడు.

ఇంతలోకే [illegible] వచ్చింది. [illegible]

"ఏమిటండీ...మీరు మరీ కుర్రాళ్ళయి పోతున్నారు... కాఫీ కూడా కొట్టలేదీసంబరంలో..." అందామె హేళనగా.

"చూడూ... నీవు కూడరా. పుట్టింటి కెళ్ళవుగాని. ఏం" ఆమోదించమని ప్రాధేయ పడినట్టు చూచాడు.

"అవునత్తయ్యా... కోవూరు కూడా పోతుందిది" అంది కోమలం చేతులు త్రిప్పుతూ.

ఇందిరకు నవ్వు ఆగలేదు. జగన్నాధం బస్సుఆపి ఉంచమన్నాడు కాస్సేపు. కండక్టర్ 'స్టాప్'అన్నాడు. సింహాద్రి ఆపాడు.

జగన్నాధం మంచందిగి ఇందిర రెండు చేతులు పట్టిలాగి మంచంలో కూచో పెట్టాడు.

"అబ్బో బలేబస్సండి...దీనిలో రోజూ పుట్టింటికి పంపెట్టున్నారే, మీరు ఖర్చు దమ్మిడీకూడా లేకుండా" భర్తముఖంలోకి చూచి అందామె.

"రైట్" అన్నాడు కిశోర్.

"బుర్..." పోనిచ్చాడు నోటి మోటారును సింహాద్రి.

"ఆఁ బద్వేల్ వచ్చింది. దిగి కాఫీతాగి రాండి." అరిచాడు కండక్టర్.

"రాండర్రా...మీ అందరికీ బజ్జీలు పెడతాను" పిలిచింది ఇందిరమ్మ.

"ఊహూ...ఇత్తల ఒతలు పెత్తాలులే" అన్నాడు సింహాద్రి.

"ఉహూఁ" అందామె ఆశ్చర్యంగా.

"ఇందూ. కాఫీ టిఫినూ అందరికీ ఇక్కడికే తీసుకురా" అన్నాడు జగన్నాధం.

ఆమాటలని పిల్లలవైపు చూచాడు. పిల్లలు తలలూచారు. టిఫినులైపోయాయి.

"ఆ! ఎవరయ్యా బండ్లోంచి దిగింది. రండి...రండీ గాడీ కదుల్తోంది-చలో-రైట్"అన్నాడు కిశోర్.

ఇందిరా జగన్నాధాలిద్దరూ బాలల ఆనందంలో భాగం పంచుకోలేకపోయారు. వారికేవేవో తెగనిమాటలు.

"ఆఁ ఆత్మకూరు..." అరిచాడు కండక్టర్...బస్సుదిగి వెళ్లి పోలీసుస్టేషనులో చేవ్రాలు చేయటానికి వెళ్ళాడు.

జగన్నాధంకంటే ఇందిరకిది వింతగా తోచింది. ఈ ఆనందం తన కొడుకుదా? తనభర్తదా! తనభర్తఎవరు! తనకొడుకెవరు! తెలుసుకోలేక పోయిందామె. జగన్నాథంను అనుకొని ఆలాగే ఆలోచించసాగిందె. ఆ ఆలోచనలకు జగన్నాథం అడ్డుతగిలాడు.

"ఇందూ...ఈ రాత్రికి ఇక్కడ పడుకుందామా." మెల్లగా అడిగాడతను.

"ఏం! మళ్ళీ కుమిలికుమిలి ఏడుద్దామనుకుంటున్నారా..." ఒయ్యారంగా చూచిందామె.

"ఏడవనులే. పిల్లలున్నారుగా... అన్నయ్యా పేరుతో వీడున్నాడుగా." అన్నాడతను.

"ఏమో వాడిక్కడ పడుకుంటాడూ? తక్కువా" ఆమె వింతగా చూచింది

"వాడికేం అడుగుతానుండు. ఒరేయి అప్పలూ...ఈ రోజు రాత్రి యీ బస్సులోనే నిద్రపోదామా" అడిగాడు జగన్నాథం.

"కిచోలు తూదావా." అనుమానంగా అడిగాడు వాడు.

"వాడు వాళ్ళమ్మదగ్గిరికి పోతాడులేరా. నీ సంగతేమిటో చెప్పు" నిక్కచ్చిగా ప్రశ్నించాడు.

"అయితే...నేనూ...అమ్మ దగ్గిరే. తెలుచా." వాడూ ఖండితంగానే జవాబిచ్చాడు.

"ఈ ఒక్కరోజు అమ్మదగ్గర పడుకోక పోతేనేం..."ఎగతాళి గా చూచాడు— జగన్నాథం.

"ఊహూఁ నేలాను. నే నమ్మదగ్గిర పడుకుంతా" అన్నాడు సింహాద్రి.

"సరే పోరా! పిథవా. మీ అమ్మే ఇక్కడ పడుకుంటుంది నాదగ్గర..." చిరునవ్వుతో అన్నాడు.

"ఓ, అమ్మ పడుకుంతావా"వాడు ఆశ్చర్యంగా అడిగాడు.

"ఏమిటండీ మీరు మరీను-కొంచెమైనా, పిల్లలున్నారనైనా గమనించకుండా" సిగ్గుతో అందామె.

"ఆఁ పిల్లలూ...పెద్దలూ. ఎవరు పిల్లలు? ఎవరు పెద్దలు. అసలు మనం పెద్ద ఎందుకు కావాలి. అయినా నీకు తెలీదులే. మనకు ఈ రాత్రి కిక్కడే పక్క వెయ్యాలి... తెలుసా" నిర్భరానందంతో నిండిందా స్వరం.

"అత్తయ్య మామయ్యదగ్గర పడుకుంటుంది. హే...హే...హే..." అరిచారు పిల్లలు.

ఇందిరా జగన్నాధములు ఒకరినొకరు చూచి నవ్వుకోసాగారు.

"రైట్...అవురే...డ్రయివర్... చలో...శిదా. నెల్లూర్" కండక్టర్ కిశోరు హుకుం జారిచేశాడు.


"అబ్బా! నువు "పాం" "పాం" అను. నేను పోనిత్తా...ఊఁ"అని ఒప్పందం చేసుకున్నాడింకొక పాపతో సింహాద్రి.

బస్సు కదిలించాడు- "బుర్........." తుమ్మెదలాగా శబ్దం చేశాడు. పందిరిమంచం మోటారైంది గది లోపలనే ఉండికూడా. ఏ మోటారూ వెళ్ళలేని చోట్లన్నీ తిరగసాగిందది. కిశోరు నోటికి ఏ వూరిపేరువస్తే ఆ వూరంతా అది తిరిగింది.

పందిరిమంచం ఆ రాత్రి ప్రాణంతో పొంగిపోయింది. అందులో జగన్నాధం దిశ తెరగని ప్రయాణం చేయసాగాడు. ఆ ప్రయాణంలో త్రికాలాలకూ ఐక్యత సిద్ధించింది.

నాటికీ నేటికీ పందిరిమంచము ఆయింట్లో


అన్ని కాలములలోను
ప్రతి దినము




అన్నిపండ్లరసములతో చేయబడిన పానీయము

సేవించండి.
దీనిని సోడా, చల్లని పాలుతో కలిపి తీసుకొనవచ్చును.
మీ ఆరోగ్యమును. జీర్ణశక్తిని. బలమును పెంచు రుచికరమైన పానీయము.
ఇండియా క్యానింగ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్,
విజయవాడ-
NVKR

పండిత
డి. గోపాలాచార్యులువారి
అరుణ
స్త్రీల టానిక్
ఆయుర్వేదాశ్రమం(ప్రైవేటు)లిమిటెడ్
మద్రాసు-17